ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 02.06.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నిన్న జరిగిన లోక్‌సభ ఎన్నికల చివరి దశ పోలింగ్‌లో 62.36 శాతం ఓటింగ్ నమోదైంది.
2. ఎన్నికల ప్రక్రియను సజావుగా , నిష్పక్షపాతంగా నిర్వహించడంలో కేంద్ర ఎన్నికల సంఘం విజయవంతమయిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందించారు.
3. తెలంగాణ ప్రజలు ఈరోజు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.
4. ఈ ఏడాది మే నెలలో స్థూల వస్తు , సేవల పన్ను (జీఎస్‌టీ) ఆదాయం లక్షా 73 వేల కోట్ల రూపాయలకు చేరింది.

## SEVENTH PHASE POLLING

నిన్న జరిగిన లోక్‌సభ ఎన్నికల చివరి దశ పోలింగ్‌లో 62.36 శాతం ఓటింగ్ నమోదైంది. బీహార్‌లో 51.92 శాతం ఓటింగ్ నమోదు కాగా, చండీగఢ్‌లో 67.90 శాతం, హిమాచల్ ప్రదేశ్‌లో 70.05 శాతం, జార్ఖండ్‌లో 70.66 శాతం ఓటింగ్ నమోదైంది. పంజాబ్‌లో 61.32 శాతం పోలింగ్ నమోదు కాగా , ఉత్తరప్రదేశ్‌లో 55.59 శాతం , పశ్చిమ బెంగాల్‌లో 73.79 శాతం పోలింగ్ నమోదైంది. ఒడిశాలో , మిగిలిన 42 అసెంబ్లీ స్థానాలకు కూడా ఏకకాలంలో పోలింగ్ నిర్వహించగా, 70.67 శాతం ఓటింగ్ నమోదైంది. దేశ వ్యాప్తంగా ఏడు దశల్లో పోలింగ్ సజావుగా, ప్రశాంతంగా జరిగిందని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ నేతృత్వంలోని జ్ఞానేష్ కుమార్ , డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధుతో కూడిన ఎన్నికల సంఘం ఏడు దశల సార్వత్రిక ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రక్రియలోని ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించారు. ఓటర్లు నిర్భయంగా , బెదిరింపులకు తావులేకుండా ఓటు వేసేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

చేపట్టారు. ఖచ్చితమైన ముందస్తు ప్రణాళిక , ఎన్నికల అధికారులకు కఠినమైన శిక్షణతో , ఈసారి ఎన్నికలలో రీ పోలింగ్ గణనీయంగా తగ్గిందని , ఇది ఎన్నికల ప్రక్రియ పటిష్టతను నిరూపిస్తుందని కమిషన్ పేర్కొంది. లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఎల్లుండి జరుగుతుంది.

--NSD

**PM- ECI**

ఎన్నికల ప్రక్రియను సజావుగా , నిష్పక్షపాతంగా నిర్వహించడంలో కేంద్ర ఎన్నికల సంఘం విజయవంతమయిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందించారు. భారత ప్రజాస్వామ్య సమగ్రతను నిలబెట్టడంలో వారి అంకితభావం , ఖచ్చితమైన ప్రణాళిక చాలా కీలకమని , దేశ వ్యాప్తంగా ప్రజలు విశ్వాసంతో , భద్రతతో ఓటు వేయడానికి వీలు కల్పించారని సామాజిక మాధ్యమ వేదికగా మోదీ అన్నారు. ప్రజాస్వామ్య విలువలపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ దేశ ఎన్నికల ప్రక్రియను స్ఫూర్తిగా తీసుకుంటారని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో అచంచలమైన దీక్షతో కట్టుదిట్టమైన భద్రతను అందించినందుకు ప్రధానమంత్రి భద్రత దళాలకు కృతజ్ఞతలు తెలిపారు.

NSD

## PM- INDI ALLIANCE

అవకాశవాద ఇండి కూటమి ఓటర్లను తమకు అనుకూలంగా తిప్పుకోవడంలో విఫలమైందని ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోదీ అన్నారు. వారు కులతత్వ , మతతత్వ, అవినీతిపరులని మోదీ ఆరోపించారు. కొన్ని వర్గాలను రక్షించే లక్ష్యంతో ఏర్పడిన ఈ కూటమి - దేశానికి భవిష్యత్తును అందించడంలో విఫలమైందని అన్నారు. తనను దెబ్బ తీయడానికి ఇటువంటి కుతంత్ర రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టారని నరేంద్రమోదీ అన్నారు.

NSD

## ECI- CENTRAL FORCES

రాష్ట్రాలు, కేంద్ర పరిశీలకులు అందించిన సమాచారం ఆధారంగా ఎన్నికల తర్వాత హింసను అరికట్టడానికి కేంద్ర ఎన్నికల సంఘం కేంద్ర బలగాలను రంగంలోకి దింపింది. కౌంటింగ్ పూర్తైన తర్వాత ఆంధ్రప్రదేశ్ , పశ్చిమ బెంగాల్‌లో 15 రోజుల పాటు భద్రతా బలగాల ను

మోహరిస్తున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. అదేవిధంగా ఉత్తరప్రదేశ్ , ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్‌లలో కౌంటింగ్ పూర్తయిన తర్వాత రెండు రోజుల వరకు భద్రతా బలగాలను మోహరిస్తారు.

**NSD**

## INDIA BLOC MEETING

లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ముందు , ప్రతిపక్ష ఇండియా బ్లాక్ కూటమి నిన్న న్యూఢిల్లీలో సమావేశం నిర్వహించింది. తాము 295 లోక్‌సభ స్థానాలకు పైగా గెలుస్తామని కూటమి విశ్వాసం వ్యక్తం చేసింది. సమావేశానంతరం మీడియాతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ... జరుగుతున్న ఎన్నికలు , మున్ముందు తమకు ఎదురవుతున్న సవాళ్లతో సహా పలు అంశాలపై చర్చించామని చెప్పారు. కౌంటింగ్ రోజు ప్రతిపక్ష పార్టీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా విపక్ష నేతలు చర్చించారని చెప్పారు. టీవీ చానెళ్లలో లోక్‌సభ ఎగ్జిట్ పోల్ చర్చల్లో పాల్గొనాలని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు. గతంలో ఎగ్జిట్ పోల్ చర్చలను బహిష్కరిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రకటించింది. సమావేశం అనంతరం ఆప్ కన్వీనర్ , ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ... కేంద్రంలో బలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఇండి కూటమి ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అత్యధిక లోక్‌సభ స్థానాలను భారత కూటమి గెలుచుకుంటుందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ప్రకటించారు. మహారాష్ట్రలో కూటమికి 30 నుంచి 35 లోక్‌సభ స్థానాలు వస్తాయని శివసేన (యుబిటి) నాయకుడు అనిల్ దేశాయ్ అన్నారు. సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కూడా కూటమి విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

**NSD**

## TELANGANA- FORMATION DAY

తెలంగాణ ప్రజలు ఈరోజు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు జరిగే దశాబ్ది ఉత్సవాలకు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసింది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ జెండాను ఎగురవేసి సాయుధ పోలీసు బలగాల గౌరవ వందనం స్వీకరించిన

అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగి స్తారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గీతాన్ని విడుదల చే స్తారు. ముందుగా గన్‌పార్క్ లోని అమరవీరుల స్మారక చిహ్నం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ముఖ్యమంత్రి నివాళులర్పిస్తారు. సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద హుస్సేన్ సాగర్‌పై సాంస్కృతిక శోభాయాత్ర , బాణాసంచా ప్రదర్శన నిర్వహిస్తారు. మాజీ ముఖ్యమంత్రి , బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కే చంద్రశేఖర్‌రావు నిన్న సాయంత్రం గన్‌పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించి ట్యాంక్‌బండ్‌లోని అమరజ్యోతి స్మారకం వరకు క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహించారు. కాగా , తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో అసంఖ్యాక యువకులు చేసిన అత్యున్నత త్యాగాలను హృదయపూర్వకంగా గుర్తుచేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి , వివిధ పార్టీల నాయకులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

NSD

## GST- COLLECTIONS

ఈ ఏడాది మే నెలలో స్థూల వస్తు , సేవల పన్ను (జీఎస్‌టీ) ఆదాయం లక్షా 73 వేల కోట్ల రూపాయలకు చేరింది. ఏడాది కాలంలో ఇది 10 శాతం వృద్ధిని సూచిస్తోందని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. మే నెల మొత్తం వసూళ్లలో కేంద్ర వస్తు సేవల పన్ను 32 వేల కోట్ల రూపాయలు, రాష్ట్ర వస్తు సేవల పన్ను 40 వేల కోట్ల రూపాయలు , సమగ్ర స్థూల వస్తు, సేవల పన్ను 87 వేల 781 కోట్ల రూపాయలు , సెస్ 12 వేల కోట్ల రూపాయలకు పైగా ఉంది. రీఫండ్‌లను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, గత నెలలో నికర GST ఆదాయం లక్షా 44 వేల కోట్ల రూపాయలుగా ఉంది . గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 6.9 శాతం వృద్ధిని సాధించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్థూల GST వసూళ్లు 3 లక్షల 83 వేల కోట్ల రూపాయల అంచానాగ ఉం దని మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశీయ లావాదేవీలలో పెరుగుదల ,

దిగుమతుల్లో స్వల్ప పెరుగుదల కారణంగా ఇది సంవత్సరానికి 11.3 శాతం వృద్ధిని సూచిస్తుందని కూడా మంత్రిత్వ శాఖ పేర్కొంది.

NSD

**PREZ- HEATWAVE**

దేశంలోని అనేక ప్రాంతాల్లో వేడి పరిస్థితుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ విపరీతమైన వాతావరణం కారణంగా ప్రజలు మృతి చెందడం పట్ల ఆమె విచారం వ్యక్తం చేశారు. వివిధ స్థాయిలలోని పరిపాలన విభాగాలు సత్వరమే స్పందించి వేడి పరిస్థితులకు గురయ్యే వారికి సహాయం పడడానికి చర్యలు తీసుకోవడం సంతోషదాయకమని సామాజిక మాధ్యమ పోస్ట్‌లో ముర్ము పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, విధి నిర్వహణలో ఉన్న అధికారులు, సాధారణ ప్రజలకు వీలైనంత వరకు వేడి పరిస్థితుల నుండి రక్షణ కల్పిస్తారని రాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు.

NSD

**SHUKLA FSP-I 02.06.2024**

**SEVENTH PHASE POLLING**

A voter turnout of 62.36 percent has been recorded in the seventh and final phase of Lok Sabha elections for which polling was held yesterday. In this phase, the polling was held in 57 Parliamentary Constituencies spread over seven States and one Union Territory. These include 13 seats each in Uttar Pradesh and Punjab, nine in West Bengal, eight in Bihar, six in Odisha, four in Himachal Pradesh, three in Jharkhand and one Parliamentary Constituency in Chandigarh.

In Bihar, 51.92 per cent voter turnout was recorded while Chandigarh registered 67.90 per cent, Himachal Pradesh 70.05 per cent and Jharkhand 70.66 percent voting. In Punjab, 61.32 percent of polling was recorded while in Uttar Pradesh, it was 55.59 percent and West Bengal registered 73.79 per cent turnout. In Odisha, the voter turnout remained 70.67 percent where simultaneous polling was also held for the remaining 42 Assembly seats.

A total of 904 candidates were in the fray in this seventh and last phase of Lok Sabha elections. Prominent among them are Prime Minister and Senior BJP leader Narendra Modi, party leaders Anurag Thakur, Ravi Shankar Prasad and Kangana Ranaut, Congress leader Manish Tiwari and

Vikramaditya Singh, RJD leader Misa Bharti, and Trinamool Congress leader Abhishek Banerjee. In addition, assembly by-elections for six constituencies in Himachal Pradesh and one seat each in Bihar, Uttar Pradesh and West Bengal was also conducted yesterday. This seventh phase marked a grand finish to the world's largest polling marathon that began on 19th of April.

The Election Commission in a statement said, polling across the country was held smoothly and peacefully across seven phases. The Commission led by Chief Election Commissioner Rajiv Kumar along with Election Commissioners Gyanesh Kumar and Dr. Sukhbir Singh Sandhu kept a close watch on every aspect of the poll process during the seven phase General Elections. It said, stringent security measures were in place creating a conducive environment for voters to cast their vote without fear or intimidation. The Commission added that with meticulous advance planning and rigorous training of election officials, elections this time have seen a drastic reduction in the number of repolls, demonstrating the robustness of the election process. The counting of votes for the Lok Sabha elections will take place on Tuesday.

**CB/ANAND/MAIL/0558**

**SHUKLA FSP-1 02.06.2024**

**PM- ECI**

Prime Minister Narendra Modi has commended the Election Commission of India (ECI) for their exemplary efforts in ensuring a smooth and fair electoral process. In a social media post, Mr Modi said, their dedication and meticulous planning have been crucial in upholding the integrity of Indian democracy, allowing citizens across the nation to vote with confidence and security. He said that country's electoral process is something every believer in democratic values takes inspiration from. The Prime Minister also expressed his gratitude to country's outstanding security forces for their unwavering vigilance during the entire elections. He said, their efforts have ensured a safe and secure environment, enabling people to take part in the polling process with ease. He added that their service to the nation is deeply appreciated by each one of us.

**CB/Anand/0604**

**SHUKLA FSP-1 02.06.2024**

**PM- INDI ALLIANCE**

Prime Minister and senior BJP leader Narendra Modi has said that the opportunistic INDI Alliance failed to strike a chord with the voters. He alleged that they are casteist, communal and corrupt. He said, this alliance,

aimed to protect a handful of dynasties, failed to present a futuristic vision for the nation. Mr Modi said through the campaign, they only enhanced their expertise on one thing - Modi bashing. He said, such regressive politics has been rejected by the people.

CB/Anand/0607

BAIG: KAMAL TSP- 1 01/06/2024

**PREZ- HEATWAVE**

President Droupadi Murmu has stated that the heatwave conditions prevailing in many regions are causing significant distress to people. She expressed her sadness over the deaths resulting from this extreme weather. In a social media post, President Murmu mentioned that it is heartening to see that the administration at various levels has responded promptly and taken steps to assist those affected by the heat. Civil society, as always, has also stepped forward to offer relief, she added. The President expressed hope that workers, farmers, on-duty officials, and the general public are being sheltered from the heat stress as much as possible. She emphasized the importance of developing awareness about necessary precautions and addressing the root causes of the climate crisis in the long run.

<><> Anand 2341

**SHUKLA:ANJALI FSP-I 2.6.2024**

**TELANGANA FORMATION DAY**

The people of Telangana are celebrating its formation day today while the state Government has made elaborate arrangements for the day-long decennial celebrations on a grand scale. Chief Minister A Revanth Reddy will address the people of the state from the Parade Grounds in Secunderabad after hoisting the national flag and receiving the guard of honour from the armed police forces. The state Official song will be released at the programme. Before that, the Chief Minister will pay floral tributes to Telangana martyrs, who sacrificed their lives to the cause of Telangana state, at the Martyrs Memorial at Gun Park. A cultural extravaganza and display of fireworks will be held on Hussain Sagar at Tank-Bund in the evening. Meanwhile, the main opposition party BRS has taken up a three-day programme to mark the occasion yesterday. Former Chief Minister and BRS President K Chandrasekhar Rao paid homage to the martyrs at the Telangana Martyrs Memorial at Gun Park last evening and led a candle light march till the Amara Jyothi memorial at Tank Bund.

Meanwhile, Governor CP Radhakrishnan extended wishes to the people of Telangana on its formation day. He said in a message that it is a heartfelt reminder of the supreme sacrifices made by countless youths in the pursuit of a separate state and he offered tributes to the martyrs of the Telangana movement for their unwavering dedication. Stating that the struggle for statehood witnessed spirited participation from all sections of society, the governor is confident that the aspirations and hard work of the people, employees, leaders, and policymakers will continue to protect Telangana's unique identity and secure its rightful share of resources and opportunities. The Chief Minister and leaders of various parties have extended wishes to the people on the occasion.

**MS LAKSHMI/HYDERABAD/MAIL/0622**

**SHUKLA FSP-1 02.06.2024**

**ECI- CENTRAL FORCES**

Election Commission of India (ECI) has provided central forces to prevent any post poll violence based on assessment provided by the States and central observors. Sources said, Andhra Pradesh and West Bengal have been provided with security forces for 15 days after counting days. Similarly, Uttar Pradesh, Odisha, Sikkim, Arunachal Pradesh have been provided security forces till two days after counting day.

CB/Anand/0610

KGS SSP-1 01/06/2024

**GST- COLLECTIONS**

The gross Goods and Services Tax (GST) revenue for the month of May this year stood at one lakh and 73 thousand crore rupees. Ministry of Finance in a statement said that this represents a 10 per cent year-on-year growth. Out of the total collection in the month of May, Central Goods and Services Tax is over 32 thousand crore rupees, State Goods and Services Tax is over 40 thousand crore rupees , Integrated Goods and Services Tax is over 87 thousand and 781 crore rupees and cess is over 12 thousand crore rupees. The Ministry added that after accounting for refunds, the net GST revenue for the last month stands at one lakh 44 thousand crore rupees, reflecting a growth of 6.9 per cent compared to the same period last year. The Ministry further informed that the gross GST collections in the financial year 2024-25 stood at 3 lakh and 83 thousand crore rupees. This represents an impressive 11.3 per cent year-on-year growth, driven by

a strong increase in domestic transactions and marginal increase in imports.

<><> Anand 2006